



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
నవంబరు 16, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# రేవంత్ ఓ రాబందు

సీఎం నిర్ణయాలతో ప్రజలు రోదిస్తున్నారు.. కొడంగల్‌కు చక్రవర్తిలా తిరుపతిరెడ్డి

కలెక్టర్లు, అధికారులు మోకరిల్లుతున్నారు.. 'లగచర్ల'లో కాంగ్రెస్ వాళ్లు కూడా ఉన్నారు


గ్రామంలో లేనివారినీ జైలుకు పంపారు.. న్యాయపోరాటం చేసి వారికి బెయిలిప్పిస్తాం

కొడంగల్‌లో మర్లబడ్డట్టే తెలంగాణ అంతా..ప్రభుత్వానికి పేదోళ్ల ఉసురు: కేటీఆర్



సంగారెడ్డి/పటాన్‌చెరు, నవంబరు 15 : సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజల పాలిట రాబందులా మారారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సీఎం నిర్ణయాలతో ప్రజలు రోదిస్తున్నారని, ఆక్రోశిస్తున్నారని తెలిపారు. ఇటీవల వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై, అధికారులపై దాడి చేసిన ఘటనలో అరెస్టయి సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల గ్రామస్థులను శుక్రవారం పలువురు బీఆర్ఎస్ నేతలతో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఒకప్పుడు ఫార్మాసిటీ అంటేనే కాలుష్యం అని మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పుడేమో ఫార్మా విలేజ్‌ల పేరిట రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని ఆరోపించారు. రూ.60 లక్షల నుంచి రూ.70 లక్షల విలువ చేసే భూములను రూ.10 లక్షలకే అడిగితే రైతులకు ఆవేశం రాదా? అని ప్రశ్నించారు. జీవనాధారమైన భూమలను గుంజుకుంటుంటే నిరసన తెలిపే హక్కు కూడా లేదా? అని మండిపడ్డారు. లగచర్ల నిరసనలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా ఉన్నారని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గానికి ఎనుముల తిరుపతిరెడ్డి చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారని

(మిగతా 2వ పేజీలో)



# 19న వరంగల్‌కు సీఎం రేవంత్

**ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో బహిరంగసభ**

**పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం**

**ఏడాది పాలనపై 'ప్రజాపాలన విజయోత్సవాలు'**

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 19న వరంగల్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. స్వయం సహాయ బృందాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలతో సమావేశమై ఆ గ్రూపులకు సంబంధించిన ఆస్తుల పంపిణీ చేస్తారు. సీఎం పర్యటన ఏర్పాట్లను సమీక్షించేందుకు సచివాలయంలో శుక్రవారం ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి వరంగల్ పర్యటన రూట్ మ్యాప్, వేదిక ఏర్పాట్లు, పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు. సభకు వచ్చే మహిళలు ఎక్కువ దూరం నడవకుండా పక్కాగా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులను కోరారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు, పిల్లల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల చిత్రాలను సభ వద్ద ప్రదర్శించాలని సూచించారు. సీఎం సభ, ఇతర కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలని కోరారు.

**నేడు, రేపు మహారాష్ట్రలో సీఎం ఎన్నికల ప్రచారం**

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శని, ఆదివారాల్లో మహారాష్ట్ర అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి బయల్దేరి ఉదయం 10 గంటలకు నాగ్‌పూర్ చేరుకుంటారు. అక్కడ నుంచి చంద్రాపూర్‌లో స్థానిక నేతలతో కలిసి ప్రచార కార్యక్రమాల్లో

(మిగతా 2వ పేజీలో)

## శిల్పకళావేదికలో 21 నుంచి లోక్‌మంథన్



దక్షిణ భారతదేశంలో
తొలిసారి నిర్వహణ
హాజరుకానున్న రాష్ట్రపతి,
కేంద్రమంత్రులు
దేశ విదేశాల నుంచి
వెయ్యిమందికి పైగా
కళాకారులు: కిషన్‌రెడ్డి

## లెండి ప్రాజెక్టు నిర్మాణ అడ్డంకులను తొలగిస్తాం

త్వరలోనే
ప్రాజెక్టు
నిర్మాణం
చేపడతాం


మహారాష్ట్ర
ఎన్నికల
ప్రచారంలో మంత్రి
ఉత్తమ్ ప్రకటన



## మోదీ ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం




దేవ్‌గఢ్, నవంబరు 15: ఎన్నికల తుది దశ ప్రచారం నిమిత్తం శుక్రవారం ఈ రాష్ట్రానికి వచ్చిన ప్రధాన మంత్రికి ఇబ్బందులు ఎదురయ్యాయి. ఝూర?ండ్‌లోని దేవ్‌గఢ్‌లో ప్రచారం ముగించుకున్న ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీకి పయనమయ్యారు. అయితే, 80 కిలో మీటర్లు వెళ్లిన తర్వాత ఆయన ప్రయాణిస్తున్న విమానం సాంకేతిక లోపం కారణంగా వెనుదిరిగి వచ్చింది. దీంతో మరో విమానంలో ప్రధాని ఢిల్లీకి వెళ్లారు. షెడ్యూల్ ప్రకారం శుక్రవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్పోర్ట్సు కాంప్లెక్స్‌లో నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించాల్సి ఉంది. దీంతో హుటాహుటిన అధికారులు ప్రత్యామ్నాయంగా మరో విమానాన్ని సిద్ధం చేశారు.



## మహా వికాస్ అఘాడీ సర్కారు కూల్చివేతలో అదానీ హస్తం

ధారావిని సొంతం
చేసుకునేందుకే:రాహుల్



రిజిస్ట్రేషన్‌కు రూ.2లక్షలు

## లంచం డిమాండ్ చేశారంటూ పిటిషన్

రంగారెడ్డి

జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1, సిబ్బందిపై విచారణకు హైకోర్టు ఆదేశాలు

ఆఫీసుల్లో ఫిర్యాదుల పెట్టెలు పెట్టాలని ఆదేశం

## అధికార్లపై దాడి చేస్తే ఊరుకోం



కొడంగల్‌లో పరిశ్రమ
ఇష్టం లేకపోతే ఎక్కడైనా
నిరసనలు తెలపొచ్చు: పొన్నం

సిరిసిల్ల నేత కార్మికులకు
త్వరలో మహిళా సంఘాల చీరల ఆర్డర్లు

20న సిరిసిల్ల జిల్లాలో
సీఎం పర్యటన.. మంత్రి పొన్నం ప్రభాకర్



## ఏపీ అభివృద్ధికి ఐఐటీ-ఎం బాసట

మంత్రి లోకేశ్ సమక్షంలో 8 ఒప్పందాలు
అమరావతికి సాంకేతిక సహకారం
విద్యార్థులకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ
పారిశ్రామిక అవసరాల మేరకు టీచింగ్
ఇంటర్నెట్ గేట్‌వేగా విశాఖ అభివృద్ధి
వివిధ శాఖలతో కలిసి ముందుకు

# ఘనంగా వార్త మిర్రర్ యాదాద్రి
# జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ పుట్టినరోజు వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన**
**వార్తమిర్రర్ తెలుగు దినపత్రిక ఎడిటర్ బద్దుల శ్రీధర్ యాదవ్**





నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి(ఏలే భాస్కర్) : వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్ పుట్టినరోజు సందర్భంగా తన కుటుంబ సభ్యులు మనవరాళ్లు లక్ష్మి తనిష్క, లక్ష్మి ఐయుక్త చేతుల మీదుగా కేక్ కట్ చేయించి పుట్టినరోజు వేడుకను జరుపుకున్నారు. ఎల్బీనగర్ నేచర్ నివాస్ డెవలపర్స్ ఆఫీసులో సి.ఎండి సికిలమెట్ల శ్రీహరి, ఆఫీస్ బృందం కల్లెట్ల నర్సింగ్ సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, అనిల్, రాము కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు వనస్థలిపురంలో బ్రహ్మర్షి పగిడిమర్రి శ్రీనివాస్ శర్మ అక్షింతలు వేసి ఆశీర్వదించారు. హయత్ నగర్ లో జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయ్, శ్రీ బాలాజీ బైక్ జోన్ అధినేత సామ పవన్ రెడ్డి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, సాగర్ కనెక్షన్ బిల్డర్ సుదం శేఖర్ సాగర్ తన మిత్ర బృందం అక్కనపల్లి వీరయ్య, చెన్నప్ప గణేష్ సాగర్ ని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు పలువురు ప్రముఖులు ప్రముఖ జర్నలిస్ట్ బద్దుల మురళి యాదవ్, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు ధనుంజయ్ గౌడ్, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, బిఆర్ఎస్ నేత నీళ్ల లింగస్వామి గౌడ్, నాంపల్లి సీనియర్ అడ్వకేట్ ఆలేటి యాదగిరి సాగర్, మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్,





# ఏపీ అభివృద్ధికి ఐఐటీ-ఎం బాసట

**మంత్రి లోకేశ్ సమక్షంలో 8 ఒప్పందాలు**
**అమరావతికి సాంకేతిక సహకారం**
**విద్యార్థులకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ**
**పారిశ్రామిక అవసరాల మేరకు టీచింగ్**
**ఇంటర్నెట్ గేట్‌వేగా విశాఖ అభివృద్ధి**
**వివిధ శాఖలతో కలిసి ముందుకు**



అమరావతి, నవంబరు 15 : ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి మద్రాస్ ఐఐటీ బాసటగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలకు చేదోడుగా నిలవడానికి ముందుకొచ్చింది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలతో ఎనిమిది ఒప్పందాలు చేసుకుంది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబును అసెంబ్లీలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం మద్రాస్ ఐఐటీ బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అంతకుముందు మంత్రి నారా లోకేశ్ తదితరుల సమక్షంలో ఒప్పందాలు జరిగాయి. వీటిల్లో ప్రధానంగా అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దడానికి సాంకేతిక సలహాలు అందించడం, యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో నాణ్యత పెంచే కార్యక్రమాలు చేపట్టడం, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడం, విశాఖను ఇంటర్నెట్ గేట్‌వేగా అభివృద్ధి చేయడం తదితర ఒప్పందాలు ఉన్నాయి. ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయడానికి తాము ఉత్సాహంగా ఉన్నామని మద్రాస్ ఐఐటీ బృందం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, ఎం.రామప్రసాదరెడ్డి, బీసీ జనార్దనరెడ్డి, సీఎం కార్యదర్శి ప్రద్యుమ్న, ఉన్నతాధికారులు కృతికా శుక్లా, విజయరామరాజు, యువరాజ్, కన్నబాబు, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి, సీఈవో ఎంజె శంకరనారాయణ్ తదితరులు పాల్గొన్నారు.



## దీపావళి వేడుకలో మద్యం, మాంసాహారం


**బ్రిటీష్ హిందువులకు యూకే ప్రధాని ఆఫీసు క్షమాపణ**

న్యూఢిల్లీ, నవంబరు 15: దీపావళి సందర్భంగా యూకే ప్రభుత్వం అక్టోబరు 29న నిర్వహించిన వేడుకలో అతిథులకు మద్యం, మాంసాహారం అందించడంపై విమర్శలు వెల్లువెత్తడంపై ఆ దేశ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ స్పందించారు. జరిగిన పొరపాటును తెలుసుకున్నామని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని బ్రిటీష్ హిందువులకు క్షమాపణలు చెప్పారు. ఇందుకు సంబంధించి యూకే ప్రధాని కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీపావళి వేడుకలో మద్యం, మాంసాహారం అందించడంతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని బ్రిటీష్ ఇండియన్, కన్జర్వేటివ్ పార్టీ ఎంపీ శివానీ రాజ గురువారమే ప్రధానికి లేఖ రాశారు. నిర్వాహకులకు హిందూ సంప్రదాయాలపై కనీస అవగాహన లేకపోవడం శోచనీయమని ఆమె పేర్కొన్నారు.

# అధికార్లపై దాడి చేస్తే ఊరుకోం

**కొడంగల్‌లో పరిశ్రమ ఇష్టం లేకపోతే ఎక్కడైనా నిరసనలు తెలపొచ్చు: పొన్నం**
**సిరిసిల్ల నేత కార్మికులకు త్వరలో మహిళా సంఘాల చీరల ఆర్డర్లు**
**20న సిరిసిల్ల జిల్లాలో సీఎం పర్యటన.. మంత్రి పొన్నం ప్రభాకర్**

సిరిసిల్ల, నవంబరు 15 : అధికారులపై దాడులు చేస్తే ఎంతమాత్రం సహించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. "ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలిస్తున్నాం. రాజకీయ పార్టీ ఏదైనా సరే విమర్శలను, ఆకాంక్షలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు అనుమతిస్తున్నాం. దాన్ని అవకాశంగా తీసుకొని అధికారులపై దాడులు చేస్తే ఊరుకోబోం" అని వ్యాఖ్యానించారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్ ప్రమాణ స్వీకారోత్సవ సభకు మంత్రి పొన్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొడంగల్‌లో పరిశ్రమ పెట్టడం ఇష్టం లేకపోతే ఎక్కడైనా నిరసన తెలపవచ్చని, ఇందిరా పార్కు వద్ద ధర్నా, ర్యాలీ, దీక్షలు చేయవచ్చని అన్నారు. అధికారులపై దాడులు చేస్తే మాత్రం చట్టప్రకారంగా చర్యలు తప్పవని హెచ్చ రించారు. మల్లన్నసాగర్, మిడ్ మానేరు బాధితులను గతంలో ఎన్ని ఇబ్బందులు పెట్టారో తనకు తెలుసని చెప్పారు. కొడంగల్‌లో కలెక్టర్‌పై దాడి విషయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కలెక్టర్‌పై దాడి చేసినవారిని అరెస్టు చేయకుండా ఏం చేయాలో ప్రభుత్వానికి కేంద్రమంత్రి సూచించాలన్నారు. అనంతరం.. సీఎం రేవంత్ ఈ నెల 20న రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో కలెక్టరేట్‌లో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సిరిసిల్లలో నేత కార్మికుల కోసం మనోధైర్య ర్యాలీ నిర్వహిస్తామని పొన్నం తెలిపారు. నేతన్నల సమస్యలు తెలుసుకోవడానికి ప్రభుత్వం తరఫున సిరిసిల్లలో ఒకరోజు గ్రీవెన్స్ సెల్(ఫిర్యాదుల స్వీకరణ) నిర్వహిస్తామన్నారు. నేత కార్మికులు



ఆత్మహత్యలు చేసుకోవద్దని, పలు పథకాలను అందుబాటులోకి తెచ్చి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. సీఎం 20న జిల్లాకు రానున్న నేపథ్యంలో అనేక కార్యక్రమాలు ముందుకు వస్తాయని భరోసా ఇచ్చారు. బతుకమ్మ చీరల స్థానంలో మహి ళా సంఘాలకు అందించే చీరల ఆర్డర్లు త్వరలోనే ఇస్తామన్నారు.

# 19న వరంగల్‌కు సీఎం రేవంత్

పాల్గొంటారు. అనంతరం వరుసగా రాజురా, డిగ్రాస్, వార్ధానియోజకవర్గాల్లో ప్రచార సభలు, రోడ్ షోలలో పాల్గొని రాత్రికి తిరిగి నాగ్‌పూర్‌చేరుకుంటారు. రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి నయగావ్, భోకర్, షోలాపూర్‌నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. అదే రోజు తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

## లెండి ప్రాజెక్టు నిర్మాణ అడ్డంకులను తొలగిస్తాం


**త్వరలోనే ప్రాజెక్టు నిర్మాణం చేపడతాం**
**మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో మంత్రి ఉత్తమ్ ప్రకటన**

హైదరాబాద్, నవంబరు 15 : మహారాష్ట్ర ఎన్నికల తర్వాత లెండి ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకుపోతామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ, మహారాష్ట్ర అంతర్రాష్ట్ర ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులను తొలగిస్తామని తెలిపారు. కర్ణాటక సీఎం సిద్దరామయ్యతో కలిసి మరాఠ్వాడా ప్రాంతంలోని ముఖేద్ నియోకవర్గంలో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అక్కడి ప్రజలకు ఈ మేరకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లెండి ప్రాజెక్టుతో ఇరు రాష్ట్రాల ప్రజలకూ ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాలనే మలుపు తిప్పనున్నాయని, ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ 200పై చిలుకు స్థానాల్లో గెలవనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహా వికాస్ అఘాడీ సర్కారు కూల్చివేతలో అదానీ హస్తం

**ధారావిని సొంతం చేసుకునేందుకే: రాహుల్**

నాందేడ్, నవంబరు 15: మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ ప్రభుత్వాన్ని కూల్చివేయడంలో పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ హస్తం ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. 2019లో అవిభాజ్య ఎన్సీపీ, బీజేపీ మధ్య జరిగిన సమావేశంలో అదానీ పాల్గొన్నట్లుగా ఇటీవల అజిత్ పవార్ వెల్లడించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాజకీయ పార్టీల పొత్తు సమావేశంలో ఓ పారిశ్రామికవేత్తకు పనేంటని ప్రశ్నించారు. ధారావి ప్రాంతంపై అదానీ ఆనాడే కన్నేశారని, దానిని సొంతం చేసుకోవడానికి రాజకీయంగా పావులు కదిపారని అన్నారు. ఇందులో మోదీ పాత్ర కూడా ఉందని రాహుల్ ఆరోపించారు.



## రిజిస్ట్రేషన్‌కు రూ.2లక్షలు లంచం డిమాండ్ చేశారంటూ పిటిషన్

**రంగారెడ్డి జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1, సిబ్బందిపై విచారణకు హైకోర్టు ఆదేశాలు**
**ఆఫీసుల్లో ఫిర్యాదుల పెట్టెలు పెట్టాలని ఆదేశం**

హైదరాబాద్, నవంబరు 15: తమ సేల్‌డీడ్ రిజిస్ట్రేషన్ చేయడానికి రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేస్తున్నారని కేపీహెచ్‌బీ 9వ ఫేజ్‌కు చెందిన పి.రమ్యశ్రీ, కొండాపూర్ రాజరాజేశ్వర నగర్‌కు చెందిన వల్లూరి వెంకటరమణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రంగారెడ్డి జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1(మూసాపేట్) కార్యాలయంలో సిబ్బంది లక్ష్మణ్‌రెడ్డి, సాయి, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ డాక్యుమెంట్ రైటర్ రూ.2 లక్షల లంచం డిమాండ్ చేశారని పిటిషనర్లు పేర్కొన్నారు. కొండాపూర్ రాజరాజేశ్వర్‌నగర్‌లోని 300 చదరపు గజాల ప్లాట్‌కు సంబంధించిన సేల్‌డీడ్ రిజిస్ట్రేషన్ చేయడంలేదని తెలిపారు. ఈ పిటిషన్ జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం ఎదుట విచారణకు రాగా జాయింట్ సబ్‌రిజిస్ట్రార్‌ను ప్రత్యక్షంగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరైన రంగారెడ్డి జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1 వివరణ ఇస్తూ.. పిటిషనర్లు అసలు డాక్యుమెంట్ సమర్పించలేదని.. పిటిషనర్లు ఆరోపిస్తున్న తేదీన తాను సెలవులో ఉన్నట్లు పేర్కొన్నారు. రూ.2 లక్షలు డిమాండ్ చేసినట్లు పిటిషనర్లు ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం..'రాష్ట్రంలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలి. ఫిర్యాదులపై అధికారులు విచారణకు ఆదేశించి.. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ కమిషనర్ అండ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ తనిఖీలు నిర్వహించి తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఇన్‌స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ల వ్యవస్థను సరిచేస్తారని, తమ మార్గదర్శకాలను అమలుచేస్తారని భావిస్తున్నాం. ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొంటున్న రంగారెడ్డి జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1, సిబ్బందిపై విచారణ చేపట్టాలి. పిటిషనర్‌ల సేల్‌డీడ్ డాక్యుమెంట్లను వారం రోజుల్లో రిజిస్ట్రేషన్ చేయాలి. తదుపరి విచారణ నాటికి రంగారెడ్డి జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1, సిబ్బందిపై వచ్చిన ఆరోపణలపై విచారణ నివేదికను సీల్డ్ కవర్‌లో రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ సమర్పించాలి' అని పేర్కొంది.



## 6 గ్యారంటీల వైఫల్యాల పై ఉద్యమ కార్యచరణకు బిజెపి కార్యకర్తలు సిద్ధం కావాలి

### భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) మునుగోడు మండల కేంద్రంలో సంస్థాగత ఎన్నికల కార్యశాలను నిర్వహణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ బూతు స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను పూర్తి చేసిన బూత్ కమిటీలను ఎన్నుకోవాలని అన్నారు అనంతరం మండల కమిటీలను వేయడం జరుగుతుంది అని తెలిపారు.అదేవిధంగా రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల వైపాల్యాల పై ఉద్యమ కార్య చరణకు సిద్ధం కావాలి.కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను ప్రజా క్షేత్రంలో తీసుకొని పోవడానికి బీజేపీ కార్యకర్తలు సన్నద్ధం కావాలి అని కోరారు.



## శ్రీశ్రీశ్రీ త్రిలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

### మాజీ ఫిష్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ త్రిలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో చెన్నేరు గోదావరి జిల్లాలతో గలగల పారాలని కోరారు నేటి చిన్నేరు రేపటి గోదావరి కృష్ణ నదుల అనుసంధానానికి ప్రధానం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, గ్రామ నాయకులు పెద్దలు ప్రజలు పాల్గొన్నారు



## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం షురూ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 15

తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోని సభ్యత్వ నమోదు కార్యక్రమం రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో జగిత్యాల నియోజకవర్గ అడ్ హాక్ కమిటీ సభ్యులు సోమ నారాయణరెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రానున్న రోజుల్లో పార్టీ క్రియాశీలకంగా మారబోతుందన్నారు. రూ. 100 చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి 5లక్షల ప్రమాదభీమా సౌకర్యం పార్టీ కల్పించిందన్నారు. అలాగే టీడీపీ సభ్యత్వ కార్డు కలిగి ఉన్న వ్యక్తి దురదృష్టవశాత్తు మరణిస్తే అదేరోజు అంత్యక్రియలకు 10వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం ,ఉపాధికోసం పార్టీ సహాయం అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సాయబ్ హుస్సేన్, మహమ్మద్ వహీద్, తెదేపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

మిర్యాలగూడ నవంబర్ 15:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం, మండల ప్రాంతాలలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలో తెల్లవారుజాము 4 గంటల నుండి ప్రజలు ముఖ్యంగా మహిళలు వచ్చి సుమారు వందలాది దీపాలు వెలిగించారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ తిరునగ నాగలక్ష్మి భార్గవ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు బండారు కుషలయ్యలు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ వార్డుల, వాడల ప్రజలు ముఖ్యంగా మహిళలు సమీప ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. ప్రతి ఇంట దీపాలు వెలిగించారు. అదేవిధంగా దామరచర్ల మండలం వాడపల్లి అగస్తీశ్వరస్వామి ఆలయంలో భారీగా భక్తులు ముఖ్యంగా మహిళలు భారులు తీరి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలి.

### సీపీఎం నల్లగొండ పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య.

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నల్గొండ పట్టణంలోని 21వ వార్డు శాఖ సమావేశం ఐటిఐ ఎల్లమ్మ గుడి సందులో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు లేని పేదలకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలాన్ని కేటాయించి ఇండ్లు నిర్మించడం కోసం కేంద్రం ఐదు లక్షలు, రాష్ట్రము 5 లక్షలు మొత్తం పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి మహిళకు 2500 ఇస్తామని హామీ సంవత్సరం గడిచిన అమలు చేయకపోవడం విచారకరమని పది నెలల బకాయి ప్రతి మహిళకు 25 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేని నిరుపేద కుటుంబాలకు వెంటనే రేషన్ కార్డులను ఇవ్వాలని ఇప్పటికే పట్టణంలో నిర్మించిన 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు లాటరీ ద్వారా ఎంపిక చేసిన వారికి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని కోరారు .పట్టణాల నుండి పనులు లేక వ్యవసాయ పనుల కోసం గ్రామీణ ప్రాంతాలకు వలస పోతున్న పేద ,మధ్యతరగతి మహిళలకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి



ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మహమ్మద్ ఇక్బాల్ సాజిద్, 21వ వార్డు శాఖ కార్యదర్శి సలివొజు సైదాచారి, సభ్యులు అన్న భీమోజు పద్మ, శివ, సుజాత, ఆడిపోజు నర్సింహచారి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 23న నల్లగొండలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

### ఎమ్మార్పీఎస్ నేతలు

మిర్యాలగూడ , నవంబర్ 15:- (వార్త మిర్రర్) ఈ నెల 23న నల్లగొండలో జరగనున్న మాదిగ సోదరుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నేతలు కోరారు. శుక్రవారం స్థానిక ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో మాదిగ సోదరుల ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సదస్సు నిర్వహించారు మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు అంజన్న, మాచర్ల సైదులు చింతలపాటి చినశ్రీరాములు, లింగాల వెంకన్న మాట్లాడుతూ ఈనెల 23న నల్గొండ జిల్లా నల్గొండలో జరుగు మాదిగల ఆత్మీయ సమ్మేళనంను ప్రతి గ్రామం, పట్టణం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిఫారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వెంటనే అమలు చేయాలని వర్గీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి మాదిగలంతా ఐక్యంగా పార్టీలకతీతంగా పాల్గొని వర్గీకరణ సాధించుకోవాలని తెలియజేశారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ పోలిటి బ్యూరో సభ్యులు దైవ సత్యం మాదిగ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ , ఎన్ఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ మచ్చ ఏడుకొండలు మాదిగ, మాదిగ



ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ రేగురి రాము, ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంఘం డివిజన్ అధ్యక్షులు కోట విజయ్ కుమార్, మాదిగ ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు, వడ్డె రాజు వేములపల్లి మాజీ ఎంపీపీ పుట్టల కృపయ్య మాజీ ఎంపిటిసి ఇజ్రాయిల్, మాజీ కౌన్సిలర్ సోమసుందర్, వల్దాసు సురేష్, దైద వెంకటేశ్వర్లు, పుట్టల శ్రీనివాస్ దైద శ్రీనివాస్, కొత్తపల్లి సైదులు, ఉత్తర సందీప్, వింజమూరి లలిత , కలకొండ హరీష్, గోవర్ధన్, దైద సురేష్, నుకపంగ మోహన్, మాదిగ మేధావులు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

## పట్టుదలతో 2ఉద్యోగాలు సాధించిన రామాజీపేట యువకుడు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 15

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన కోల రంజిత్ కుమార్, ఒకే సంవత్సరంలో వరుసగా 2 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి, యువతకు ఒక గొప్ప ఆదర్శంగా నిలిచాడు. అతడి తల్లిదండ్రులు కోల శంకర్-వనిత. తల్లి దండ్రులు వ్యవసాయం చేస్తూ, ఎంతో కష్టపడి రంజిత్ ను చదివించారు. తల్లిదండ్రుల కష్టాన్ని వృథా చేయకుండా, రంజిత్ కుమార్ పట్టుదలతో చదివి, తన లక్ష్యాలను సాధించాడు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో కొన్నిసార్లు వైఫల్యాలు ఎదురైనప్పటికీ, ఆయన నిరాశ చెందకుండా మరోసారి ప్రయత్నిం చాడు. ఫలితంగా, 8 నెలల క్రితం పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికైన రంజిత్, ప్రస్తుతం హైదరాబాద్ లో శిక్షణ పొందుతున్నారు. తాజాగా టిఎస్ పిఎస్ సి గ్రూప్ 4లో జూనియర్ అసిస్టెంట్ కు కూడా ఎంపికైన రంజిత్ , వరుసగా 2 ఉద్యోగాలు సాధించి యువతకు ఒక గొప్ప ప్రేరణ గా నిలిచాడు. ఇలా వరుసగా 2 ఉద్యోగాలు సాధించిన కోల రంజిత్ కుమార్ ను గ్రామస్తులు అభినందించారు.



## గుడికోట ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 15

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి పంచముఖ లింగేశ్వర ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని ఆలయ అర్చకులు వినయ్ కుమార్ శర్మ నిర్వహించారు. ఇట్టి సత్యనారాయణ స్వామి వ్రతం లో దాదాపు 60 జంటలు పాల్గొన్నారు. సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న జంటలకు కమిటీ సభ్యులు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల గిరిదావార్ పద్మయ్య, కమిటీ సభ్యులు, చండీ పరివార్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## తాజ్ పూర్ గ్రామంలోని త్రిలింగేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

### ఘన స్వాగతం పలికి సన్మానించిన డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ త్రిలింగేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, భువనగిరి పార్లమెంట్ ఇన్చా ర్జి క్యామ మల్లేష్, పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, చింతల వెంకటేశ్వర్,రెడ్డి అతిధులకు స్వాగతం పలికిన ఘనంగా సన్మానించారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు పూర్ణకుంభ స్వాగతం పలకడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య,%దీ=వా% పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, పీర్జాదిగూడ కార్పొరేటర్ కౌడె పోచయ్య,మాజీ ఎంపీటీసీ సామల వెంకటేష్,మాజీ ఎంపీటీసీ కంచి మల్లయ్య,నాయకులు.. పుట్ట వీరేష్ యాదవ్, ఓరుగంటి రమేష్ గౌడ్, పండుగ కిరణ్,గుల్లని రాజు,గంజి సందీప్ నేత,రాంపల్లి అరుణ్ కుమార్,ఓరుగంటి వేణు,జనగాం మహేశ్,ఎస్ కే యాకూబ్,రాంపల్లి రమాదేవి, రాంపల్లి నాగరాజు,బీట్కూరి లక్ష్మణ్,ఉడుత రాజు,బీట్కూరి మహేష్ ఎస్ కే షరీఫ్,భీమునూరి భాస్కర్, రాంపల్లి అనిల్,ఎస్ కే బషీర్,బీట్కూరి బిక్షపతి,రాంపల్లి అజయ్,పల్లెపాటి సాయికుమార్ ,గుండె గళ్ళ రాజు,గుండె శ్రీనివాస్,గుండె శివ,కూతాడి సురేష్,నీల భరత్ ,దండబోయిన బాలరాజుయాదవ్,జి.శ్రీశైలం, నాగారం నరేష్,కట్కూరి నరేష్ గౌడ్, ప్రేమ్, వివిధ గ్రామాల ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు

## వరి కోయలు దగ్ధం చేయడం వల్ల భూమి సారము కోల్పోతాయి

### - ఏడి దేవ్ సింగ్



మిర్యాలగూడ నవంబర్ 15:- (వార్త మిర్రర్)వరి కొయ్యకాలు దగ్ధం చేయడం వల్ల భూసారం కోల్పోయే అవకాశం ఉందని మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి. దేవ్ సింగ్ శుక్రవారం విలేఖరులకు తెలిపారు. కొయ్యకాలు దగ్ధం చేయడం వల్ల నైట్రోజన్, పోటాసియం, ఫాస్ఫరస్ పోషకాలు ఆవిరి అయ్యే అవకాశం ఉందని, భవిష్యత్తు పంటలకు అందుబాటులో ఉండవని ఆయన అన్నారు. కొయ్యలు కాల్చడం వల్ల వాయువు కాలుష్యం ఏర్పడుతుందని, ప్రజలకు ఊపిరి తిత్తుల సమస్య తలెత్తుతుందని ఆయన తెలిపారు. జీవన వైవిధ్యం తగ్గి పోతుందని, నెలలో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతుందన్నారు. భవిష్యత్తు పంటలకు నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. కొయ్యకాలును కాల్చకుండ నీళ్ళతో నెలలోనే నానబెట్టి దున్నితే సేంద్రీయ ఎరువుగా ఉపయోగ పడుతుందని రైతులు కాల్చకుండా సహకరించాలని కోరారు.



## మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి నివాసం లో భక్తి శ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం వేడుక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 15... తార్నాక లోని .గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి నివాసం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ వ్రతం పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొన్నే సంపత్, మల్లికంటి వీరన్న,మణి, టెంపుల్ సాయి, గునిగంటి కేదారీ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ విద్యార్థులకు సత్కారం

దేవరకొండ నవంబర్ 15 వార్త మిర్రర్ :దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు కబడ్డీలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా అధ్యక్షుడు ఎన్విటి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి సభ్యులతో కలిసి విద్యార్థులనీ శాలువాలతో సత్కరించి మెమొంటోస్ అందజేసి అభినందనలు తెలియజేసినారు. అనంతరం అధ్యక్షుడు ఎన్విటి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యమని శారీరికంగా మానసికంగా ఉల్లాసంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. చదువుతోపాటు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న కృష్ణవేణి టాలెంట్ స్కూలు యజమాన్యాన్ని సిబ్బందిని వ్యాయామ ఉపాధ్యాయులని అభినందించారు. అండర్-14 కబడ్డీ టీం కి తెలంగాణ రాష్ట్రం నుంచి వి.స్టాలిన్ జాదవ్ కెప్టెన్షిప్ చేయడం దేవరకొండ నియోజకవర్గానికి ఎంతో గర్వకారణం అని,వి.పూజ జాతీయస్థాయికి సెలెక్ట్ కావడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. ఇండోర్ , అవుట్డోర్ స్టేడియాలు అందుబాటులోకి వస్తే ఇలాంటి క్రీడా కళా రత్నాలు దేవరకొండ నియోజకవర్గంలో ఎంతో మంది వెలుగులోకి వస్తారని, నిత్యం సాధన చేయడానికి క్రీడాస్థలాలు లేకపోవడం ఎంతో దురదృష్టకరమని అన్నారు.దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులకు కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, తాళ్ల సురేష్ ,ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి భాస్కర్, భాస్కర్ రెడ్డి, జల్దా వేణు, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ ,జాంగిర్, అశోక్ కుమార్, మహేందర్,పీ ఈ టి లు రజిత, చరణ్, స్పోర్ట్స్ అసోసియేషన్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సిబ్బంది క్రీడాకారులు కళాకారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగా వైభవంగా శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠ మహేశ్వర స్వామి కళ్యాణం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 15





చౌటుప్పల్ పట్టణం కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నుండి శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠ మహేశ్వర స్వామి దేవాలయం వరకు గౌడ కులస్తులు శ్రీ సూరమాంబ కంఠ మహేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కల్యాణ మండపానికి తీసుకొనీ రావడం జరిగింది. అనంతరం ఎదుర్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి కంఠ మహేశ్వర స్వామికి అంగరంగా వైభవంగా కళ్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని అన్నదాన పోషకులు బత్తుల విప్లవ్ గౌడ్ వాణీ దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ రమణ గౌడ్, సింగిల్ విండో ఛైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ సందగల్ల విజయ సతీష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య గౌడ్, అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్, సలహాదారులు తోర్పునూరి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు చేవగోని వెంకటేష్ గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తోర్పునూరి వెంకటేష్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల శ్రీశైలం గౌడ్, సహాయ కార్యదర్శిలు మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, తోర్పునూరి బాబు గౌడ్, కోశాధికారి ఉష్కాగుల రమేష్ గౌడ్, ప్రచార కార్యదర్శిలు ఉడుగు మల్లేశం గౌడ్, తోర్పునూరు మల్లేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి చెరుకు లింగస్వామి గౌడ్, సాంస్కృతిక కార్యదర్శి వరగంటి మహేందర్ గౌడ్, సభ్యులు రాజపేట అశోక్ గౌడ్, బోడిగ బాలకృష్ణ గౌడ్, వర్కాల పాండు గౌడ్, తోర్పునూరి శ్రీనివాస్ గౌడ్, చెరుకు సత్యనారాయణ గౌడ్, వర్కాల రవి గౌడ్, ఉస్కాగుల శ్రీశైలం గౌడ్, బొంగు రమేష్ గౌడ్, సలహాదారులు బొంగు జంగయ్య గౌడ్, ఉడుగు ఇస్తారి గౌడ్, పాలకూర్ల స్వామి గౌడ్, ఉష్కాగుల దశరథ గౌడ్, కాసుల వెంకటేశం గౌడ్, మారూపాక సైదులు గౌడ్, గౌడ నాయకులు మొగుదల రమేష్ గౌడ్, తొర్పునూరి లింగస్వామి గౌడ్, పబ్బు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర జెండా గొప్పతనాన్ని, పోరాటాలను ప్రజలకు తెలియజేయండి

## మతోన్మాదాన్ని తమ రచనల ద్వారా ఎండగట్టండి

## - యండి.జహంగీర్ పిలుపు



వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 15

బిజెపి, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న మతోన్మాదా విధానాలను, మనువాద భావజాలాన్ని ఎదుర్కోవడానికి తన రచనలు ఉపయోగపడాలని , సిపిఎం ఎర్రజెండా చేస్తున్న ప్రజా ఉద్యమాలను ప్రజలకు తమ కళారూపాల ద్వారా తెలియజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం చౌటుప్పల పట్టణంలోని కందాల రంగారెడ్డి భవనంలో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు డిసెంబరు 15, 16, 17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సందర్భంగా మహాసభల జయప్రదం కోసం పాలకుల అవలంబిస్తున్న విధానాలను, ప్రజా పోరాటాలను, ప్రజా సమస్యలను కళారూపాల ద్వారా ప్రజలలోకి తీసుకుపోవడానికి రచయితల వర్క్ షాపు నిర్వహించినారు. ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిధులుగా ఎండి. జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అనేక ప్రజా ఉద్యమాల నిర్వహించి రైతులకు వ్యవసాయ కూలీలకు కార్మికులకు అసంఘటిత కార్మికులకు అండగా నిలిచిందని అన్నారు. దేశంలో 10 సంవత్సరాల బిజెపి పాలనలో అన్ని వర్గాలపై అన్ని రకాలైన దాడులను పెంచిందని అన్నారు. ఒక దిక్కు ధరల పెరుగుదల, మరోవైపు మతోన్మాదం పేరు ప్రజలపై భారాలు మోపుతూ విభజన చేస్తూ ఈ దేశాన్ని అపల కుతలం చేస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజానాట్యమండలి కళాకారులు తమ ఆట పాటల ద్వారా ప్రజల్ని చైతన్యవంతం చేయడంలో ముందు పీఠాన ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ మాట్లాడుతూ ప్రజానాట్యమండలి నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుండి నెటివరకు పాలకుల అవలంబిస్తున్న అన్ని విధానాలపై పాటలు ఆటలు, పల్లె సుద్దుల ద్వారా, వీధి నాటికల ద్వారా చైతన్యం చేస్తున్నామని రానున్న కాలంలో కూడా మా కళారూపాలను నూతన పద్ధతులలో రూపొందించి ప్రజలు ముందుకు తీసుకుపోతామని నరసింహ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యండి.పాష , బూరుగు కృష్ణారెడ్డి, చౌటుప్పల మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారి గోవర్ధన్, రాష్ట్ర కమిటీ సభ్యులు అనంగారి భాస్కర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, ప్రముఖ రచయిత రాచకొండ రమేష్, రచయితలు బండి సత్తన్న, రత్నకుమార్, దుర్గేష్, ఉపేందర్, సిరిప లింగం, నాగభూషణం, పుల్లయ్య , హనుమంతు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్తీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్సర్ష్ అభియాన్ లో ఎమ్మెల్యే బాలు నాయక్

## కొత్త పథకాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడి ప్రసంగం



దేవరకొండ నవంబర్ 15 వార్త మిర్రర్ :భగవాన్ బిర్సాముండా 150వ జయంతి మరియు గిరిజన గౌరవ దినోత్సవ సమారోహం సందర్భంగా శుక్రవారం నాడు దేవరకొండ పట్టణంలోని బంజారా భవనంలో ఏర్పాటు చేసిన ధర్తీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్సర్ష్ అభియాన్ కొత్త పథకాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడి గారిచే ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన తదుపరి భగవాన్ బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ధర్తీ ఆభా జన జాతీయ గ్రామ ఉత్సర్ష్ అభియాన్ గిరిజన సంక్షేమం, సంకల్పం నుండి సత్వర ఆచరణ దిశగా సరైన వసతులు లేనటువంటి నివాస ప్రాంతంలోని గిరిజనులకు రహదారులు, నీళ్లు, ఆరోగ్యం ,విద్య, టెలికాం, విద్యుత్ మరియు గృహ నిర్మాణం అంటే కనీస సౌకర్యాలు కల్పన కొరకు ఈ పథకం (05) సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అంచనా వ్యయం 79 ,156 కోట్లతో దేశవ్యాప్తంగా గల 26 రాష్ట్రాలు మరియు (04) కేంద్ర పాలిత ప్రాంతాలలోని 63,843 గ్రామాలలో నివసిస్తున్నటువంటి 700 కు పైగా గిరిజన తెగకుగాను మొత్తం రూ.5.338 కోట్ల మంది పైగా గల గిరిజనులకు కనీస వసతులు కల్పన కోసం ఈ పథకం యొక్క ప్రధాన ముఖ్య ఉద్దేశం అని అన్నారు.మారుమూల మరియు ఆయా సేవల ధరిచేరని గిరిజన ప్రాంతాలకు /తండాలకు కీలక సేవలను విస్తరించడం అదేవిధంగా ప్రభుత్వ ప్రయత్నాలను ఏకీకృతం చేసి అడ్డంకులను అధిగమించడంతో పాటుగా ప్రభావితమైన మార్పు కొరకు ఏకీకరణలను ప్రోత్సహించడం జరుగుతుంది అన్నారు.ఈ పథకంలో భాగంగా నల్గొండ జిల్లాలో 52 గిరిజన గ్రామాలకు /తండాలకు ఎంపీక చేయడం జరిగింది అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి గిరిజన లంబాడా తండాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు.అదే విధంగా గిరిజన బిడ్డ పేరుమీద కొత్త పథకం తీసుకువచ్చినందుకు ప్రధాని నరేంద్ర మోడి గారిని ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మాజి ఎంపీపీ బిక్కు నాయక్,పార్వతి చందు నాయక్,చందంపేట మండల పార్టీ అధ్యక్షులు బాధ్య నాయక్,నేరెడుగొమ్ము మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, మాజి జడ్పీటీసీ బుచ్చి లచ్చిరం నాయక్, సీనియర్ నాయకులు పాప నాయక్,భరత్ నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ సీత్యా నాయక్,మాజి సర్పంచులు నారాయణ, దొండేటి మల్లా రెడ్డి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎస్పీ రాజ్ కుమార్, రాజస్వ మండలాధికారి రమణా రెడ్డి, ఉప సంచాలకులు (గి. సం) ప్రత్యేక అధికారి కుమారి ప్రియాంక,యువజన విభాగ నాయకులు సాయి రాథోడ్,రమేష్ నాయక్, సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారతదేశ చరిత్ర అధ్యక్షుడిగా ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 15.... కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ కు చెందిన మలబార్ క్రిస్టియన్ కాలేజ్ (1909) లో 43వ దక్షిణ భారతదేశ చరిత్ర కాంగ్రెస్ మహాసభలు నవంబర్ 8,9,10 తేదీల యందు జరిగాయి. అందులో భాగంగా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన చరిత్ర విభాగం మాజీ సీనియర్ ప్రొఫెసర్, మాజీ డీన్(సోషల్ సైన్సెస్), మాజీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అర్జున రావు కుత్తాడిని దక్షిణ భారతదేశ చరిత్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అర్జున రావు కుతాడి ఈ ఎన్నికను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి, తెలంగాణా రాష్ట్రానికి దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తూ ఉస్మానియా చరిత్ర శాఖ అధ్యాపక బృందం , తెలంగాణ చరిత్ర శాఖ డిగ్రీ, జూనియర్ కళాశాలల అధ్యాపక బృందం, చరిత్ర విభాగ పరిశోధక పరివారం, చరిత్ర విభాగ విద్యార్థులు మరియు తెలంగాణ చరిత్ర అభిమానులు ప్రశంసాభినందనలు తెలియజేయడం జరిగింది.

## గ్రూప్ 4 ఫలితాల్లో ఉద్యోగ సాధించిన గంజి శ్రీనాథ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 15

2380F



చౌటుప్పల్ మండలం, జై కేసారం గ్రామానికి చెందిన గంజి శ్రీనాథ్ గ్రూప్ 4 ఫలితాల్లో జూనియర్ అకౌంటెంట్ గా ఉద్యోగం సాధించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్ ఉద్యోగం రావడంతో తల్లిదండ్రులు గంజి జంగయ్య పుష్ప సంతోషం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబమైన కష్టపడి ఉద్యోగ సాధించడంలో గ్రామస్తులు పలువురు అభినందనలు తెలియజేశారు..



## శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్

శంకర్పల్లి: నవంబర్ 15: (వార్త మిర్రర్): శంకర్పల్లి మున్సిపల్ పరిధి రెండవ వార్డు గణేష్ నగర్ కాలనీలో పోచమ్మ దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వేకువ జామున మహిళలు తమ తమ కుటుంబ సభ్యులతో ఆలయానికి వచ్చి ప్రత్యేకంగా దీపాలు వెలిగించి శివాలయంలో శివునికి విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ పట్టణ, వార్డు ప్రజలు సుఖ సంతోషాలతో, ఆనందాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవదేవుడిని కోరుకున్నట్టు పేర్కొన్నారు. కాలనీవాసులు పాల్గొన్నారు.



## అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో 50 రోజులపాటు అన్న ప్రసాద వితరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 15... శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం లో శ్రీ అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప స్వాములకు అన్నప్రాసద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం 50రోజుల పాటు జరుగుతుందని అయ్యప్ప స్వామి సేవా సమితి ముఖ్య కార్యనిర్వాహకులు కోకూట్ల నర్సింహారెడ్డి, తన్నీరు గోవింద్ గురు స్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కర్తలు పద్మారెడ్డిగారు, బొజ్జపవన్, రవీందరరెడ్డి,ప్రభాకరరెడ్డి,సాయలు యాదవ్, సమిరెడ్డి యాదగిరి, పరిశురాం తో పాటుపలూరు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



## వాడపల్లి అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ , నవంబర్ 15:-( వార్త మిర్రర) కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం దామరచర్ల మండలం వాడపల్లిలో శ్రీ శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలసి అఖండ జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం ప్రజలందరు స్వామి వారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## డిసెంబర్ 12న చలో హైదరాబాద్... గిరిజన శాఖ కాంట్రాక్టు ఉద్యోగులు

### గిరిజన శాఖలో పనిచేసే ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 15 ....గిరిజన శాఖలో పనిచేస్తున్న 2349 కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ లంబాడి హక్కుల పోరాట సమితి, ఆదివాసి హక్కుల పోరాట సమితి నాయకులు శుక్రవారం తార్నాకలోని నివాసంలో ఎమ్మెల్సీ ప్రొ. కొదండరాంకు వినతి పత్రాన్ని అందజేశారు. గిరిజన సంక్షేమ గురుకులంలో 491 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు 24 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో 1804, గిరిజన సహకార సంస్థల్లో 91 మంది పనిచేస్తున్నారని వీరిని గత ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తామని హామినిచ్చి మోసం చేసిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ శాఖలో వందకు వంద శాతం గిరిజన భోదనేతర, భోదన కాంట్రాక్టు పద్ధతిపై ఉద్యోగం చేసున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిసెంబర్ 12న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోదండరాంను వారు కోరారు. ఎమ్మెల్సీకి వినతిపత్రాన్ని అందజేసిన వారిలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరాపూల్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, నంగార బేరి జాతీయ కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చల ఎర్రయ్య, కొర్ర దీపాల్ నాయక్, లింగమల్ల కళ్యాణ్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలో హైదరాబాద్ కరపత్రాన్ని ప్రొ. కోదండ రామ్ విడుదల చేశారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలు నాయక్

కొండ మల్లేపల్లి నవంబర్ 15 వార్త మిర్రర్ :కొండమల్లె పల్లి మండలానికి చెందిన నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఏంఏ సిరాజ్ ఖాన్ గారి కుమార్తె కరిష్మా - మన్సూర్ అలీ ల వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు హైద్రాబాద్ లోని చంపాపేట సాగర్ రోడ్డు మంద నర్సింహా రెడ్డి గార్డెన్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నాగర్జున సాగర్ ఎమ్మెల్యే శ్రీ కుందూరు జైవీర్ రెడ్డి గారు,గుత్తా అమిత్ రెడ్డి గారితో కలిసి నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దంపతులు.ఈ కార్యక్రమంలోనియోజక వర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అభి మానులు, మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ లో మహిళ ప్రయాణికులకు బహుమతులు

దేవరకొండ నవంబర్ 15 వార్త మిర్రర్ :దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ లో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణికులను లక్కీ డ్రా ద్వారా ముగ్గురిని ఎంపిక చేసినట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. ప్రథమ బహుమతి వీనస్ రెడ్డి, ద్వితీయ బహుమతి అభిలాస్వీ, తృతీయ బహుమతి పల్లవి లను డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరికి త్వరలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. దేవరకొండ డిపో ఆధ్వర్యంలో నడుస్తున్న డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణికులకు ప్రతి 15 రోజులకు ఒకసారి బస్సులో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్ లను ఓపెన్ చేసి విజేతలను ఎంపిక చేసి బహుమతులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. విజేత మహిళా ప్రయాణికులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సైదులు, డివి నారాయణ, ఆర్ఎస్ రావు, దీప్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఊరుకొండపేట శివయ్య స్వామి క్షమించు

**విగ్రహం దగ్గరలోనే చెత్త డంపింగ్**

**కార్తీక పౌర్ణమి రోజు భక్తుల అసహనం**

**పట్టించుకోని ఆలయ ఈ.వో., పాలకవర్గం సభ్యులు**

**అభయ ఆంజనేయ ఆలయం చుట్టు అపరిశుభ్రత**

కల్వకుర్తి ఊరుకొండ నవంబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:-భక్తులకు ఇలవేల్పు దైవంగా విరాజిల్లుతూ, కొలిచి మొక్కుతే కొంగుబంగారంగా నిలుస్తోంది.శ్రీ ఊరుకొండ పేట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఈ హనుమాన్ దేవాలయానికి రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు శని ,మంగళ, శుక్ర వారాల్లో పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుని, రాత్రిపూట ఇక్కడే నిద్ర చేస్తారు. దీంతో వారి శరీరక ,మానసిక రుగ్మతలు నశించడంతో పాటు వారు కోరుకున్న కోరికలు నెరవేరు తయానేది ఇక్కడి భక్తుల ప్రగాడ విశ్వాసం ఇంత పెద్ద చరిత్ర గలిగిన ఈ ఆలయం కార్యనిర్వహణ అధికారి నిర్లక్ష్యం,ఇటు ఆలయ పాలకవర్గం పట్టించుకోకపోవడంతో అపరిశుభ్ర వాతావరణం చోటు చేసుకుంటుంది.ఈ ఆలయ పరిధిలో అత్యంత శక్తివంతమైన హనుమాన్ విగ్రహం,పక్కనే శివుని విగ్రహం,అతి సమీపంలోనే కొలువైన నిలువెత్తు 21 అడుగుల శివుని విగ్రహం, వెంకటేశ్వర స్వామి,పులి పై కొలువుదీరిన మహాలక్ష్మి అమ్మవారు దర్శనమిస్తుంటారు.దర్శనం కోసం వచ్చిన భక్తులు మనస్ఫూర్తిగా దేవుళ్ళని మొక్కుకొని కోరికలు తీర్చమని కోరుకుంటారు.అలాంటిది ఆలయ సమీపంలోనే ముఖ్యంగా శివుని,వెంకటేశ్వర స్వామి అమ్మవారి ఆలయం ముందే చెత్త డంపింగ్ చేయడంతో దర్శనం కోసం వచ్చిన భక్తులు తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆలయం చుట్టూ డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని చెత్తను అక్కడి నుండి నేరుగా సుదూర ప్రాంతాన్ని తరలించి అక్కడ వేస్తే బాగుంటుందని భక్తులు అంటున్నారు.ఎంతో పరమ పవిత్రంగా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ముందు చెత్త దర్శనం కావడంతో వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.అలాగే ఆలయ ముందు చెత్త వేయడమేంటని భక్తులు ముక్కున వేలేసుకుంటున్నారు.ఇప్పటికైనా ఆలయ ఈవో,పాలకమండలి సభ్యులు పట్టించుకోని చెత్తను స్వామివారి ముందు వేయకుండా సిబ్బందికి సూచించాలని వారు కోరుతున్నారు.ఇలాగే



కొనసాగితే భక్తుల విశ్వాసం సన్నగిల్లడంతో పాటు భక్తుల అగ్రహానికి గురికావాల్సి వస్తుందని వారు అంటున్నారు.పాలకమండలి ఏర్పాటు పై ఉన్న శ్రద్ధ ఆలయ పరిశుభ్రత లేకపోవడం కోసమెరుపు.

# మూర్చ వ్యాధి పట్ల అపోహలు వీడాలి ఏ ఎం సీ ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చి రాజు

విశాఖపట్నం వార్త మిర్రర్ ప్రజలు మూర్చ వ్యాధి పట్ల వున్న అపోహలు, అనుమానాలు తొలగించుకోవాలి అనిఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చి రాజు కోరారు. ఆయన శుక్రవారం ఆంధ్రా మెడికల్ కళాశాల లో జరిగిన సీ ఏం ఈ కార్యక్రమంను ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. దేశంలో ఏటా మూర్చ రోగ వారోత్సవాలు జరుగుతున్నాయి అని గుర్తు చేశారు. ఇందులో భాగంగా న్యూ రాలజీ విభాగం ఆధ్వర్యంలో సిఎంఈ కార్యక్రమం జరుగుతుంది అన్నారు. రెండు శాతం ప్రజలు మూర్చ వ్యాధితో బాధపడుతున్న ట్టు తెలిపారు. బాధితులు పట్ల కుటుంబ సభ్యులలోమూడ నమ్మకాలు ఉన్నాయి అని విచారం వ్యక్తం చేశారు.మేజర్, మైనర్ మూర్చ వ్యాధులు వున్నాయి. 90 శాతం నివారణ అవుతాయి అన్నారు. ఈ వ్యాధికి రెండు దశాబ్దాలుగా 30 రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. కొన్ని రకాల ఆపరేషన్లు కూడా చేస్తున్నారు. ఇది మెదడు కి సంభందించిన వ్యాధి అన్నారు. కేజీ హెచ్‌డిప్యూటీ సూపరింటెండెంట్‌డాక్టర్ రవి మాట్లాడుతూ, మూర్చ వ్యాధిని సకాలంలో గుర్తించి చికిత్స తీసుకోవాలి అన్నారు. ఎండోక్రినాలజీ విభాగాధిపతి డాక్టర్ కే.ఏ.వీ. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, మూర్చ వ్యాధి నివారణ మీద ప్రజలు అవగాహన పెంచుకోవాలి అన్నారు.కేజీ హెచ్ న్యూరాలజీ విభాగం అధిపతి డాక్టర్ ఎస్. గోపి మాట్లాడుతూ, జాతీయ మూర్చ దినోత్సవం ఏటా నవంబర్ 17 వ తేదీన జరుగుతుంది అన్నారు. దేశంలో ఈ దినోత్సవం 1991 నుంచి జరుగుతుంది అన్నారు. ప్రపంచంలో 12 కోట్ల మంది మూర్చ వ్యాధి బాధితులు వుండగా, భారత దేశంలో 70 మిలియన్ల మంది వరకు ఉన్నారు అని తెలిపారు. ఈ వ్యాధి పట్ల ప్రజల్లో పలు అపోహలు



వున్నాయి. మూర్చ వుంటే వివాహం చేయకూడదు అని అనుకుంటారు. అది సరికాదు అన్నారు. అది అపోహ మాత్రమే అన్నారు. కాగా,30 రకాల మూర్ఛ వ్యాధులు వున్నాయి. నవ్వుకోవడం కూడా ఇందులో ఒక రకం. ఈ రోగుల్లో నిరాశ, ఆందోళన, నిస్పృహ కూడా కనిపిస్తాయి. ప్రజల్లో చైతన్యం పెంచడానికి అవగాహన కార్యక్రమంలు నిర్వహిస్తున్నాం. ఈ వ్యాధిని 21 రోజుల్లో నయం చేసే మందులు వున్నాయి. వంశ పారంపర్యంగా కూడా వస్తుంది. కొత్త మందులు వచ్చాయి. రెండు సంవత్సరాలు మందులు వాడాల్సి ఉంటుంది అన్నారు. న్యూరో సర్జరీ డాక్టర్ ప్రేమ్ జిత్ రే, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### పోచంపల్లి మాజీ బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మద్ది ప్రభాకర్ రెడ్డి

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వార్త మిర్రర్ స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఎస్.ఎస్ బేకరీ లో గణేష్ సాగర్ తో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోచంపల్లి టిఆర్ఎస్ మాజీ యూత్ ప్రెసిడెంట్ మద్ది ప్రభాకర్ రెడ్డి, ఎస్ ఎస్ బేకరీ అధినేత శేఖర్ రెడ్డి, శ్రీ బాలాజీ బైక్ పాయింట్ అధినేత సమ పవన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్రికా రిపోర్టర్గ గా ప్రజల సమస్యలను కాలనీ సమస్యలను ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు తెలియపరుస్తూ ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రిపోర్టర్ గణేష్ గారికి ధన్యవాదాలు తెలిపారు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని తెలిపారు



## గోల్డ్ లవర్స్‌కి బిగ్ షాక్..

### మళ్లీ పెరిగిన బంగారం ధర.. హైదరాబాద్‌లో ఎంతంటే

గత వారం రోజులుగా రికార్డు స్థాయిలో తగ్గుముఖం పట్టిన బంగారం ధరలకు కాస్త బ్రేక్ పడింది. వరుసగా నాలుగు రోజుల నుంచి తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు.. అటు వెండి ధరల్లో కూడా..గత వారం రోజులుగా రికార్డు స్థాయిలో తగ్గుముఖం పట్టిన బంగారం ధరలకు కాస్త బ్రేక్ పడింది. వరుసగా నాలుగు రోజుల నుంచి తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు.. గత రెండు రోజుల నుంచి స్వల్పంగా పెరుగుతున్నాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.110.. 24 క్యారెట్ల బంగారంపై రూ.120 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో శనివారం(నవంబర్ 16) 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.69,460గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.75,770గా ఉంది.మరోవైపు వెండి ధరలు మాత్రం తగ్గుతూనే ఉన్నాయి. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.89,400గా ఉంది. గత వారం రోజులుగా వెండి ధరలు భారీగా తగ్గాయి. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి 98,900గా కొనసాగుతోంది. ముంబై, ఢిల్లీ, బెంగళూరులో రూ.89,400గా ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో శనివర్మ బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.




## ఫోన్‌పే, గూగుల్ పే ఎక్కువగా వాడుతున్నారా.? నోటీసులు వస్తాయి జాగ్రత్తా.

దేశంలో ప్రస్తుతం యూపీఐ సేవలు బాగా విస్తరించాయి. ప్రతీ చిన్న పనికి యూపీఐ యాప్స్‌ను ఉపయోగిస్తున్నారు. అయితే పరిమితికి మించి యూపీఐ ట్రాన్సాక్షన్స్ చేస్తే ఐటీ శాఖ నోటీసులు పంపించే అవకాశం ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఫోన్‌పే, గూగుల్ పే ఎక్కువగా వాడుతున్నారా.? నోటీసులు వస్తాయి జాగ్రత్తా..దేశంలో రోజురోజుకీ డిజిటల్ పేమెంట్స్ హవా పెరుగుతోంది. బ్యాంకులకు వెళ్లాల్సిన పనిలేకుండా స్మార్ట్ ఫోన్‌తోనే పని కానిచ్చేస్తున్నారు. ఒకప్పుడు వేరే వారి ఖాతాలో డబ్బులు వేయాలంటే బ్యాంకుకు వెళ్లి లైన్‌లో నిలబడి, వోచర్ నింపడం ఇలా పెద్ద కథ ఉండేది. కానీ ప్రస్తుతం అంతా మారిపోయింది. సెకనులో డబ్బులు పంపించుకునే రోజులు వచ్చేశాయి.డిజిటల్ పేమెంట్స్‌లో అత్యధికం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. గూగుల్‌పే, ఫోన్‌పే, పేటీఎం ఇలా రకరకాల యాప్స్‌ను ఉపయోగిస్తున్నారు. అయితే అంతా బాగానే ఉంది కానీ.. యూపీఐ యాప్స్‌ను ఎక్కువగా ఉపయోగించం వల్ల చిక్కుల్లో పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ మొత్తంలో యూపీఐ లావాదేవీలు చేసే వారిపై ఆదాయపు పన్ను విభాగం నిఘా పెడుతోంది. బ్యాంక్ అకౌంట్‌లో పరిమితికి మించి నగదు జమ కావడం, ఎక్కువ మొత్తంలో విత్‌డ్రా చేసుకున్న ఆదాయపు పన్ను దేశ అధికారులు నిఘా పెడుతున్నారు. ఇలాంటి వారికి ఇన్‌కమ్ ట్యాక్స్ నోటీసులు పంపించే అవకాశం ఉంది. దీంతో పన్నులు, పెనాల్టీలు చెల్లించాలని అధికారులు నేరుగా ఇంటికి నోటీసులు పంపించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. రోజువారీ లావాదేవీలపై నిఘా పెట్టేందుకు ఇన్‌కమ్ ట్యాక్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగిస్తున్నారు. పరిమితికి మించి ట్రాన్సాక్షన్స్ చేసే వారిపై చర్యలు తీసుకుంటున్నారు. సాధారణంగా సేవింగ్స్ అకౌంట్‌లో ఒక ఏడాది రూ. 10 లక్షల లిమిట్ ఉంటుంది. ఈ లిమిట్ దాటితే వెంటనే వివరాలు ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగానికి వెళ్తాయి. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 285 బీఏ కింద బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేసేందుకు పరిమితి ఉంటుంది. అలాగే ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేసే సమయంలో సేవింగ్స్ ఖాతాలో జమ అయిన డబ్బుల వివరాలు సరిపోలకపోతే మీకు ఐటీ శాఖ నోటీసులు జారీ చేస్తుంది.



## ట్రినిటీ హైస్కూల్లో కోటి దీపోత్సవం.

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 15

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ట్రినిటీ హైస్కూల్ శుక్రవారం రోజున కార్తీక పౌర్ణమి సందర్భంగా కోటి దీపోత్సవం జరిపారు. ఈ ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ కండైరెక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ ఈ కార్తీక మాసంలో పౌర్ణమి కోటి దీపోత్సవం జరపడం ఎంతో ఆనందంగా ఉన్నది అన్నారు. ప్రజల జీవితాలలో కూడా వెలుగులు నిండాలని అన్నారు స్కూల్ లో వివిధ రకాల పూలతో అలంకరణ చేసి దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కెవిబి కృష్ణారావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



## డిసెంబర్ 8 నుండి దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్

విశాఖపట్నం వార్త మిర్రర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ డెవలప్మెంట్ అసోసియేషన్ తొలిసారిగా డిసెంబర్ 8 నుండి 11వ తేదీ వరకు హిందుస్థాన్ జింక్ క్రికెట్ మైదానంలో దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని పది జిల్లాల నుండి పది టీములు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా 68 వ వార్డు వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు గుడివాడ లతీష్ ని తన నివాసం లో దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి తన చేతులు మీదుగా గోడ పత్రికలను ప్రారంభించారు. ఈ ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా జరుగుతున్న దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ గాజువాక నియోజకవర్గంలో జరగటం, దానిలో నన్ను భాగస్వాముగా చేయటం చాలా ఆనందకరంగా ఉందని . టోర్నమెంటుకు నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాస్,టోర్నమెంట్ నిర్వాహకులు మణికంఠ, హేమ సుందర్, బలరామకృష్ణ,షేక్ హుస్సేన్, సూరిబాబు, నందన్ సాయి, బి బాలకృష్ణ,ప్రవీణ్, కోదండం తదితరులు పాల్గొన్నారు





## శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వరుస్వామి సన్నిధిలో కార్తీక పౌర్ణమి వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 15 చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంనికి తెల్లవారుజామున మూడు గంటల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ కాశీ విశ్వేశ్వరుడి దర్శించుకోవడం జరిగింది. దేవాలయం సన్నిధిలో కార్తిక దీపాలు వెలిగించారు. అదేవిధంగా సాయంత్రం కూడా పెద్ద ఎత్తున మహిళ భక్తులు స్వామివారిని దర్శించుకుని కార్తిక దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలవకుండా ఏర్పాట్లు చేయడం జరిగింది. సుమారు పదివేల మంది భక్తులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని సందర్శించారు ఈ కార్యక్రమం ఎంతో కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ, బొబ్బిల్ల మురళి,కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం,పోలోజు శ్రీనివాస్ చారి, పెద్ద కిషోర్ శర్మ ,రోహిత్ మిశ్రా వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.



## ఆ పరమాత్ముని ప్రతికారమైన కార్తీక మాసంలో ఇంటింటా వెలుగులు నిండాలి

### తెలంగాణ గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

నాగోల్ వార్తా మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

నాగోల్ మమతా నగర్ లోని బసవేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బసవరాజు, ప్రకాష్ గౌడ్ ఆహ్వానం మేరకు ఆలయానికి ముఖ్య అతిథిగా కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్భంగా బద్దం ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ ఆ పరమాత్ముని ప్రీతికరమైన కార్తీకమాసంలో ఇంటింటా వెలుగుతోంది కార్తీకదీపం ఈ అఖండ దీపపు వెలుగుల్లో విశిష్టమైన మాసంలో మీ నోములన్నీ ఫలించి, మీ ఇంట సుఖసౌఖ్యాలు వెల్లువిరియాలని అన్నారు తెలంగాణ ప్రజలకి కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్